


శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి


# శ్రమతో సేవ – సేవతో కైవల్యం మాసపత్రిక

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్

ఎడిటర్: గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

**నేపథ్యం: దీన దయాళుడు**

సంపుటి: 01 సంచిక:12

28-June-2018


శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ – సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యము గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి వాచా బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

**గమనిక** : ఎవరైనా ఈ e-magazine లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

**శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం**

http://saimastersevatrust.org/Speeches/Ananthamaina_Pada_Seva.mp3

సార్ ఈ సత్సంగంలో "అనంత మైన నీ పద సేవను కోరితినో దేవా" అన్న ఆరతి వాక్యాన్ని ఎన్నో ఉదాహరణలతో వివరిస్తారు. అనంతమైన పద సేవ అంటే ఏమిటో, భగవంతుడు ఎట్టి సేవకు మెచ్చుతాడో, అనంతాచార్యుల వారు ఎలా సేవ చేసి బాబా దర్శనం అడగకనే పొందారో, భగవంతుని దృష్టిలో మన పేరు ఉండేదుకు మార్గమేమిటో వివరిస్తారు.

శోషణం భవ సింధోశ్చ దీపనం క్షర సంపదాం - **గురోర్ పాదోదకం యస్య తస్మై శ్రీ గురవే నమః**

| సార్ సూక్తి | కష్టాలలో క్రుంగక, సుఖాలలో పొంగక, జీవితమును గడపడమే ఆధ్యాత్మికత. **బాబాను చింతించే మనస్సు ఉంటే అంతా ఆనందమే.** |
|---|---|


## దీన దయాళుడు సార్

**(సంపాదకీయం)**

### మానవత్వం – ఆధ్యాత్మికత :

సరైన మానవత్వం అలవరుచుకున్నాకనే ఆధ్యాత్మికతకు అర్హులవుతారని శ్రీ భరద్వాజ మాస్టారు అంటారు. అంతేగాక ఇతరులందరూ ముక్తికి చేరే వంతెనగా నేను ఉపయోగపడి చివరివారు నను తొక్కిని పోతే చాలని శ్రీ మాస్టారు అనటమే గాక అలానే జీవించారు. మాస్టారి ఆచరణలలో తన సద్గురువైన శ్రీ సాయినాధుని, వారి ప్రతిరూపాలైన సజీవ మహాత్ముల సాంగత్యం, వారి జీవిత చరిత్ర సేకరణలు ప్రత్యేక స్థానం వహిస్తాయి. వారి అనుభవాలను అందరితో పంచుకుంటూ నిస్వార్ధంగా జీవిస్తూ ఆ మహనీయుల స్మరణ, సత్ సంగం, రచన మహాయజ్ఞం లోనే శ్రీ మాస్టారు జీవిత పర్యంతం నిలిచారు. సాయిలీలామృతం ముందుమాటలో సామాన్యంగా మనకు వచ్చే సమస్యలు, కోరికలకై భగవంతుని పై ఆధారపడటం వాని నుండి బయటపడే సులభ మార్గమని చెబుతారు. సమాధి అనంతరం లీలల్లో ఎన్నో సన్నివేశాలలో సాయి నాధుడు ఎలా మన కష్టాలలో అండగా ఉంటారో అనుభవాలతో వివరిస్తారు. శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రచురించిన శ్రీ వెంకయ్య స్వామి, శ్రీ భరద్వాజ మాస్టారి సమాధి అనంతరం భక్తుల అనుభవాల 11 చిన్న పుస్తకాలన్నీ కూడా, స్వామి వంటి మహాత్ములు మన ఇబ్బందులకు వారిపై ఆధారపడితే ఎలా కరిగి పోతారో, ఎంతగా సహాయం చేసి, ఎంతటి క్లిష్ట పరిస్థితులలో నైన ఇప్పటికీ ఎలా మార్గం చూపు గలరో తెలుపుతాయి.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఇది మన సమస్యలకు పరిష్కార మార్గంలో ఒక భాగమైతే మనకు గా మానవత్వం ఎలా ఉండాలి, మానవత్వంతో ఎలా జీవిమ్చాలనేది కూడా మహాత్ముల జీవితాలలో గుర్తించ వచ్చు. శ్రీ రామకృష్ణుల ప్రియ శిష్యులైన స్వామి బ్రహ్మానంద శ్రీ వివేకానందుల గూర్చి మాట్లాడుతూ నేను నరేంద్రుని అంతగా ప్రేమించి అతని సాంగత్యం లో గడిపేది అతని పాండిత్యం, జ్ఞానం చూచి కాదు, ఒక బాధలోని వ్యక్తి గూర్చి వినినప్పుడు కళ్ళు చెమర్చే వారి హృదయాన్ని చూచి అంటారు. అలానే వివేకానందులు ఏ ఒక్క జీవికి దైన్యాన్ని పోగొట్టటానికి ఎన్ని జన్మలెత్తడానికైనా సిద్దమే అని అలానే జీవించి ఆ ఆదర్శాలతో "ఆత్మనో-మొక్షార్థం జగత్-హితాయచ" అన్న ముఖ్య ధ్యేయంగా శ్రీ రామకృష్ణ మిషన్ ను స్థాపించారు. శ్రీ సార్ సత్ సంగంలో ఒకసారి మాట్లాడుతూ 'శ్రీ వెంకయ్యస్వామి తన తపో శక్తితో ఎందరో బాధలను, వేదనలనూ తీర్చటమే గాక కొందరు తప్పని సరిగా అనుభవించవలసిన కర్మను తన శరీరంపై తీసుకొని తను స్వయంగా అనుభవించి వారిని దుఃఖం, బాధ నుండి విముక్తులను చేస్తున్నారనీ, మనం అంత స్థాయిలో చేయ లేకున్నా మనకు చేతనైన రీతి అన్ని జీవుల సేవకు పాటుపడాలి కానీ నిష్క్రియులుగా (లేజీ గా) ఉండకూడదని" అంటారు. "ఒక ప్రక్క మన బలహీనతలు, వ్యామోహాలతో పోరాడుతూనే భగవంతుడిచ్చిన అవకాశంతో విశ్వేశ్వరుని సేవించే కృషి చేయాలనీ" ఒక letter లో తెలుపుతారు.


**మానవత్వం - సంస్కారం కావటం** :

శ్రీ సార్ జీవితంలో ఈ వ్యాఖ్యలకు ప్రత్యక్ష ఆచరణను చూడవచ్చు. చిన్నప్పటి నుండి ఇతరుల బాధలకు సార్ ఎలా స్పందించినదీ గురుస్తుతి అనే గ్రంథం చివర, ఇంతకుముందు e-magazine (సార్ జీవిత చరిత్ర)లోనూ చూడవచ్చు. ముఖ్యంగా ఒక పెద్దావిడ జిల తో బాధ పడుతున్నప్పుడు ఎంతో దూరంలోని హాస్పిటల్ లో సార్ చిన్న వయస్సులో చేర్చడం, ఒక భర్త త్రాగి తన భార్యను రోడ్డుపై విపరీతంగా కాపాడుతుండగా అడ్డుకోవటం వంటి అనుభవాల్లో అట్టి పరిస్థితుల్లో మానవత్వం ముందు సార్ కు మరే మీ గుర్తు రావన్న విషయం తెలుపుతోంది. సార్ వాచా కూడా ఆ సమయం లో తన అనుభవం గూర్చి ఈ విషయం చెప్పారు. బాధల్లో ఉన్న ఇతరుల కష్టం తొలగించాలన్న ఆత్రుతలో తన కష్టం కాని, భయం కాని, ఇతరుల విమర్శ మొ|| ఏవి మనసుకు తట్టవని సార్ వ్యక్తిత్వం లో తెలుస్తోంది. అట్టి సత్ప్రవర్తన, సంకల్పానికి భగవత్ సహాయం ఎలా ఉంటుందో కూడా ఈ సంఘటనలు తెలుపుతాయి.

**మానవత్వ దృష్టిలో మాష్టారి – సార్ భావం**

అలానే శ్రీ సార్ కు శ్రీ భరద్వాజ మాస్టారుతో పరిచయం అయ్యాక కలిచేడు లో ఒక బీద కుటుంబ సభ్యురాలు సార్ తో తన ముగ్గురు కుమార్తెలలో కనీసం ఒక పిల్లని పోషించ మని అర్థించింది. సార్ తమ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. కానీ తమ గురువు గారైన శ్రీ భరద్వాజ మాస్టారు గారు మాత్రమే పరిష్కరించగలరు అని చెప్పి శ్రీ మాష్టారిని అడిగారు. శ్రీ భరద్వాజ మాస్టారు "ఇప్పుడు నేను కాదు నిర్ణయించేది అప్పుడు ప్రెస్ చూసుకుంటున్న ఒక బాబుగారిని అడగమన్నారు". ఆ బాబుగారిని అడిగితే 'మగపిల్లవాడు అయితే ఒకళ్ళు కాదు ఎంతమందైనా తీసుకురండి. ఆడపిల్లలు అయితే వద్దు అన్నారు'. సార్ ఇంకే మీ మాట్లాడలేక పోయారు. కొన్ని రోజుల తర్వాత శ్రీ మాస్టారు కలిచేడు వస్తున్నారని తెలిసి సార్ ఆ ముగ్గురు పిల్లల తల్లితో "మీరే శ్రీ మాష్టారితో మాట్లాడమని చెప్పారు". శ్రీ మాస్టారు కలిచేడు రానే వచ్చారు. మాష్టారిని సార్ ఒక రెండు నిముషాలు ఒకావిడ మాట్లాడుతుంది అంటే అలాగే అన్నారు. ఆవిడ వచ్చి శ్రీ మాష్టారిని చూసి ఆమె ఏమీ మాట్లాడలేదు, భోరున కన్నీరు కార్చింది. ఒక రెండు నిమిషాల తర్వాత శ్రీ మాస్టారు సార్ తో ఆమె పిల్లని ఒంగోలు ఇంట్లో దించమన్నారు. సార్ శ్రీ మాస్టారుకి ఆవిడ పిల్లల గురించే అంతకు ముందు చెప్పాను అని చెప్పలేదు. కానీ దయాసాగరు లైన శ్రీ మాష్టారికి వెంటనే స్ఫురించి ఆవిడ బాధను గ్రహించి ఆవిడ బిడ్డకు ఆశ్రయం ఇచ్చారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఆ పిల్ల చాలా సంవత్సరాలు అమ్మగారి సేవ చేసుకుంది. శ్రీ మాష్టారి హృదయాన్ని సార్ గ్రహించి ఉండకున్నా, సార్ మానవత్వ దృష్టి, మొహమాటాలకన్నా పైచేయి కాకున్నా ఇది సాధ్యం అయ్యేది కాదనిపిస్తుంది.

**మానవ పరిధి దాటి సహాయం :**

అలానే శ్రీ సార్ సాయి మాస్టారు నిలయం నిర్మాణం అయిన సమయంలో దమ్మపేట నాగమణి గారు అస్వస్థతతో వస్తే వారికి, వారి భర్త, చెల్లి (భవానీగారు) ఉండటానికి శ్రీ సార్ రేకుల ఇల్లులో ఆస్కారం నాలుగు నెలల పైన కల్పించారు. ఆర్తి లో ఉన్న వారికి సలహా మాత్రమే ఇచ్చి వదలటం కాక స్వామి కృప వల్ల వారు వారి ఎంతటి కష్ట మైన తొలగించు కోవటానికి అవసరమైన అన్ని పరిస్థితులు సమకూర్చటం, మరల మరల వారి శ్రద్ధ విశ్వాసాలను పటిష్టం చేస్తూ, అవసరమైన సూచనలను, హెచ్చరికలను కూడా ఇస్తూ స్వామి కృపను వారు పొందే వరకు మనతో కుడా ఉండి శ్రమించడం, స్వామి కృపను అనుభవించ చేయటం సార్ కే చెల్లుతుంది. తరువాత చివరి వరకు కూడా స్వామిపై ఆధార పడి, వారి కృప లోనే ఉండే మార్గం లో నడిపించటం కూడా ఇచ్చట పొందు పరిచిన అనుభవం లో చూడవచ్చు. సార్ వద్దకు వచ్చిన అందరికి ఇది అనుభవమే.

**స్వామి సన్నిధికి సార్ ఆలంబన** :

సార్ 1999 సం || లో స్వామి భక్తులు ఉచితంగా ఉండి సేవించేందుకు సాయి మాస్టర్ నిలయం నిర్మించారు. అయితే సాయి మాస్టర్ నిలయంలో వచ్చే భక్తులకు ఉచితంగా ఉండటానికి ఆస్కారం కల్పించటంతో సరిపెట్టుకోక రోగగ్రస్తులైన లేదా ఏదో తీరని సమస్యలతో వచ్చిన కొందరు భక్తులకు, ఆర్తులకు నెలలు కాదు కదా సంవత్సరాల పర్యంతం ఉండుటకు చిన్నచిన్న రూములు సాయి మాస్టారు నిలయం పరిసరాలలో కల్పించేవారు. వీరిలో మిలటరీ స్వామివారు ఒకరు. వీరు మిలటరీలో కల్నల్ గా పనిచేసిన తర్వాత గొలగమూడిలో ఉండాలనే తపనతో వచ్చారు. కానీ ప్రతి ఇంట్లో ఏదో ఇబ్బంది ఉండటంతో అయన నెల్లూరు లో రూమ్ తీసుకుందా మనుకున్న తరుణంలో సార్ దగ్గర కొచ్చి వాపోయారు. సార్ వెంటనే ఆశ్రయం కల్పించారు. ఎన్నో సంవత్సరాలు వారి చివరి వరకు అచ్చటే జీవించారు. అంతే కాక వారికి సత్ సంగం కూడా లభించింది. వారి పట్టుదల, కార్యదీక్షకు తోడు సార్ సాంగత్యం తొ ప్రసాదించిన విశ్వాసం తొ వారు ధ్యానం చేస్తూ త్రుటిలో చివరి శ్వాస విడవగల అద్భుత భాగ్యం పొందారు. ఇంతటి అనాయాస మరణం భగవత్ స్మరణలో పొందటం వారి ఉత్తమ సంస్కారానికి తోడు, సార్ సహాయం వల్ల కలిగిన స్వామి సన్నిధి, సాంగత్యం వల్లనే లభ్యమయ్యిందని చెప్పవచ్చు.

చాలా రోజులు ఈ రకమైన లబ్ది పొందిన వారిలో 'శివరత్నం' కూడా ఉన్నారు. వీరు మొదట శ్వాస సంబంధించిన రోగంతో బాధపడుతూ ఎన్నో క్షేత్రాలు తిరిగినా రోగం తగ్గకపోతే సార్ ని ఆశ్రయించారు. సార్ అతనిని స్వామి దగ్గర 40 రోజులు దీక్ష చేయమని చెప్పి, చేస్తున్నప్పుడు ఇబ్బందులు తొలగిస్తూ అతని దీక్షను సాగింప చేసారు. స్వామి దయ వలన అతని ఇబ్బంది తొలగిపోయింది. అంతేగాక శివరత్నం గురువు కోసం శ్రీ గురు చరిత్ర పారాయణ చేస్తే శ్రీ సుబ్బరామయ్య సార్ అతని గురువని స్వప్న దర్శనం అయ్యింది. అప్పటి నుండి సార్ దగ్గరకి వచ్చి ఆశ్రయించాడు. సార్ అతని ఉన్నత చదువులతో పాటు, సంఘంలో చాలా ఉన్నతమైన టీచర్ ఉద్యోగం, గొలగమూడిలో స్థిరనివాసం ఏర్పరిచారు. ఇచ్చట శ్రీ సార్ ఎంతటి సద్గురువో ప్రకట మవుతుంది. ఆరోగ్య ఇబ్బందితో వచ్చిన శివరతం కు స్వామి కృపగా అది ఒక్కటే ప్రసాదించి వదలక తన సాంగత్యం తొ ఆరోగ్యం, భుక్తి(తగిన చదువు, ఉద్యోగం)తొ పాటు స్వామి సన్నిధిలో స్థిర నివాసం ఏర్పరచటం తొ (ముక్తికి)చక్కటి మార్గం కూడా చూపటమే కాక ఆచరింప చేయటంకు వానికి

అన్ని సానుకూలం చేయటం చూడవచ్చు. సార్ పై ఆధారపడిన వారికీ సార్ భౌతికంగాను, దైవికంగాను ఏ రీతి సహాయం చేస్తారో తెలుపుతుంది.

ఒక చిన్న పిల్లాడికి పోలియో వచ్చి స్వామి అనుగ్రహంతో నయం అవుతుందని తీసుకు వస్తే సార్ సాయి మాస్టర్ నిలయంలో ఉండే ఆస్కారం కల్పించటం మాత్రమే గాక అతనిపై సౌలభ్యానికి మెట్లను వాలుగా పునర్నిర్మాణం కావించారు. సాయి మాస్టర్ నిలయంలో సార్ చాలా కట్టడాలు సార్ ఇష్టాయిష్టాలతో కాక, అవసరం, ఆర్తితో చేరిన అప్పటి భక్తుల అవసరార్ధం మలచబడటం చాలా విచిత్రం. తమ ఇల్లు కానీ కట్టడం కానీ కొద్దిగా నైనా ఇతరుల అవసరాలకు మార్చటం, మనం చూడలేము. కానీ సార్ విశ్వ కుటుంబంలో శ్రీ స్వామే పరిస్థితులు కల్పిస్తారన్న విశ్వాసం తో భక్తుల సేవకు కంకణం కట్టుకున్న విశిష్ట సేవకులుగా సార్ స్వామికి శరణాగతి ఎంతగా చెందారో, తన ఇష్టా ఇష్టాలను ఎంత తృణప్రాయంగా తీసి వేసారో ఈ కట్టడాల మార్పులన్నింటిలో గుర్తించవచ్చు. సాయి సుబ్రహ్మణ్యం కు ఆశ్రయమివ్వటానికి, అవసరార్ధం తన ఇల్లు పునర్నిర్మాణం చేసి సగం ఇవ్వటం, దీనికి ఉదాహరణ. అలానే వెంకటేశ్వర్లు ఆర్ధిక ఇబ్బందులలో ఉన్నప్పుడు సాయి మాస్టర్ నిలయం ఎదుట రూమ్ పునర్నిర్మాణం చేయించి ఇవ్వటం. ఇలా వచ్చిన వారి ఆర్తిని అనుసరించి సార్ సహాయాలు అందించటం పొడుగునా చూడవచ్చు.


శ్రీ సార్ ఎందరో ఆర్తులు గొలగమూడి రోడ్డుపై తారసపడి అర్థిస్తే వారిని మదర్ థెరిసా ఆశ్రమానికి పంపి ఆశ్రయం కల్పించటం భగవంతుని సేవగా వారి బాధను తొలగించాలన్న దాని ప్రత్యక్ష ఆచరణ, వివరణ.

**స్వామిలో సార్ ఉన్నారు, సార్ లో స్వామి ఉన్నారు :**

ఇవే గాక శ్రీ సార్ స్వామి వలే వారి ఆధ్యాత్మిక ఉన్నతి తో ఎందరో బాధలను దైవికంగా తీర్చటం కూడా విశిష్టంగా ఉంటుంది.

- ఉచ్చూరు శివరామయ్య గారికి కిడ్నీలలో ప్రోబ్లం ఉండి స్వామి నాశ్రయించారు. స్వామి "ఒంటి పూట ఉప్పు లేని అన్నం తినమని" చెప్పారు. అలా చేయటం వల్ల వారి ప్రాణాంతక వ్యాధి నయం అయ్యింది. కానీ ఆకలికి తట్టుకోలేక స్వామిని ప్రార్థిస్తే స్వామి "మరు పూట కూడా తినయ్యా" అంటే రెండు పూట్ల అన్నం తిన్నారు. రోగం మరలా హెచ్చగా ఏమి చేయలేక సార్ కు చెబితే "రెండవ పూట ఉప్పులేని టిఫిన్ తినమని, అన్నం వద్దని" చెప్పటం, అలా ఆచరించగా వారి ఇబ్బంది మరలా తొలగటం జరిగింది. స్వామి సంకల్పాన్ని, ఆదేశాన్ని సార్ అర్థం చేసుకుని ఆ విషయం తెలపటం ఎంతటి విశేషమూ మనం గుర్తించ వచ్చు. స్వామి ఆదేశ ఆచరణలలో సార్ సలహా వివరణ పాటించటం వలన లబ్ది పొందినవారు స్వామి ఆశీస్సులు పొందినవారు ఎందరో.
- పోలియో పిల్లవాడిని తీసుకు వచ్చినప్పుడు ఆ పిల్లవాడి తండ్రి లంచం తీసుకోవటం మానితే స్వామి తగ్గిస్తారని చెబితే ఆయన ఆచరించ లేకపోయాడు. కాలాంతరంలో ఆ పిల్లవాడికి తీవ్ర అనారోగ్యమై చనిపోయాడు. "నమ్మితే సొమ్ము నమ్మకుంటే దుమ్ము" అనేది సార్ వాక్యానికి కూడా ఎలా వర్తిస్తుందో ఇట్టి సంఘటనలు తెలుపుతాయి.
- ప్రసాద్ కు ఒక సందర్భంలో ఎంతో కడుపునొప్పితో బాధ పడుతుంటే సార్ చికిత్స చేసి వ్యాధి నిర్మూలించటం, భట్టుకు గ్యాస్ ట్రబుల్ తీసేయటం సార్ సర్వజ్ఞత ను, కారుణ్యాన్ని, ఆధ్యాత్మిక స్థితిని నిష్కామ కర్మ చేసే వారికి అడగకనే ఎలా సాయం చేస్తారో తెలుపుతుంది.
- సాయి, ప్రసాద్ మనో బలహీనతలు నిర్మూలించుసే ప్రయత్నంలో సార్ కూడా ఎన్నో ఎక్స్పరిమెంట్ లు తమకు గా అన్వయించి, స్వీకరించి నిర్మూలించటం వారి బోధనాదక్షత ను, ఆధ్యాత్మిక పరాకాష్టను తెలుపుతాయి.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

పరోపకారార్థ మిదం శరీరం అన్న శ్రీ దర్గాస్వామి మాటకు ప్రత్యక్ష వివరణ అయిన సార్ జీవనం ను అధ్యయనం చేసి, మనం కొంతైనా ఆచరించి జీవించ గల శక్తిని ఇమ్మని ప్రార్థిస్తున్నాను. **--- మీ సాయి**

గొలగమూడి

11-7-2000

పూజ్య గురు బంధువు లైన k. భవాని గారికి శ్రీ స్వామి వారి ఆశ్సిస్సులు కలుగ వలె నని ప్రార్థిస్తూ పె.సు. వ్రాయడం. మీరు పంపిన 21 రూ M.O. అందింది. దేనికైనది వ్రాయలేదు తెలుప వలసినది.

అంతకు ముందు వ్రాసిన letter అందినది. మీ బాధ అర్ధమయింది. మీ బాధను శ్రీ మాష్టారు గారు తీర్చ వలసిందే కాని మానవుల వల్ల కాదు.

మా లాంటి వాళ్ళము ఎన్నయినా చెబుతుంటాము. అనుభవించే మీకు సాధక, బాధకాలు మానసిక బాధ తెలుస్తుంటాయి. అయితే మీకు శాశ్వతంగా హృదయం లో (విశ్వాసం) ఎందుకు నిలవడం లేదో అది సాయికే తెలుస్తుంది.

మీరు మీ బిడ్డల భవిష్యత్తు తలచుకొని అంత గా ఎందుకు బాధ పడిపోతారు? మా వాళ్ళంతా ఉన్నత స్థాయిలో ఉంటే నా బిడ్డలు తక్కువ స్థాయిలో ఉంటే నేనెట్లా సహించగలను అంటారు. మీరిచ్చిందే మీ బిడ్డలకు ఉంటుందా? అంతకంటే గొప్ప వాళ్ళు కాకూడదా! మా అమ్మ ప్రతి పూట వడ్లు దంచి మమ్ములను చాకింది. కట్టెలు ఆమే తెచ్చుకొని వంట చేయాలి. మరి ఈ రోజు మేము ఏమి చేయకుండా నెలకు నాలుగు వేల పెన్షన్ తో జీవిస్తున్నాము. మేము ఇలా జీవిస్తామని ఆమె అనుకున్నదా? ఆమె ఎప్పుడూ మా భవిష్యతు ను గూర్చి తలంచనే లేదు. మా చేత గొడ్డు చాకిరి చేయించేది. ఉద్యోగం చేసేటప్పుడు కూడ ఆమె గడ్డి తెచ్చి బర్రెలు మేపుతూ నన్ను తెమ్మని చెప్పి తెప్పించేది. తల్లి మాట కాదనలేక వెళ్లి తెచ్చేవాడిని. అసలు భవిష్యత్తును గూర్చి తలంచడం సాయి భక్తులకు పనికే రాదు. I.A.S. చదివిన మాష్టారు గారికి ఉద్యోగం పోయిన క్రొత్తలో అన్నానికి కష్టమైంది. ఆయన మరుపూటకు అన్నం ఎట్లాగా అని యోచించలేదు. సాయియే అన్నీ సమకూర్చారు. అందరికి ఆయనే పెడతాడు. మనమంతా ఆయన బిడ్డలమే కదా? మనకు కష్టమయితే వారికి కష్టం లేదా.


అసలు సాయికి పగ్గాలప్పగించాక చింతకు తావేలేదు.

**బిడ్డల ఆరోగ్యం బాగా ఉండాలని సాయిని ప్రార్థించాలి. అంతే కాని సిరి సంపదలు కాదు. వాళ్ళ ప్రవర్తన చక్కగా ఉండాలని ప్రార్థించు. అంతే గాని వారికి ప్రారబ్ధం లో లేనివి సమకూర్చమని అడుగ రాదు. ప్రారబ్ధం లో ఉండేవి రాక తప్పవు.**

మరలా వ్రాస్తున్నాను. **మనకంటే క్రింద తరగతిలో తిన తిండి, ఉండ గూడు, కట్ట బట్ట లేని వారిని గూర్చి చింతించి మనం తృప్తిగా ఇంత వరకైనా ఉన్నామని తృప్తి పడాలి.**

మాష్టారు గారి జీవిత మంతా మనకు నేర్చే గొప్ప పాఠం అదే. కాలేజీ లెక్చరర్ గా ఉండి రాత్రి మిగిలిన అన్నం లో పాలు పోసి తోడు పెట్టి యర్రగడ్డలు తరిగి వేసి, టిఫిన్ కు బదులు తినేవారు. అలా మిగిలిన డబ్బంతా ఇతరుల కొరకు ఉపయోగించే వారు. మనం అలాగే ఇతరుల కొరకు శ్రమిస్తే సాయి ఆనందిస్తారు. మన వారే బాగు పడాలని చింతిస్తుండడం స్వార్థం అవుతుంది. మరు పూట, మరు రోజును గూర్చి చింతించకుండా కాలం గడపటం గొప్ప సాధన.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

గతాన్ని గూర్చి చింతించకు, రేపటి గురించి మరుక్షణం ప్లాన్ వేయ వద్దు. ఈ క్షణంలో నివసించు అన్నారు మాస్టారు గారు. “కష్టాలు గూడా అనుగ్రహానికి గుర్తు” అన్న మాష్టారు గారి మాటలు మీద విశ్వాస ముంచి జీవిత యాత్ర సాగించండి.

మనకు చింత భయము, ఆందోళన ఉన్నాయంటే సాయి మీద విశ్వాసము లేనట్లే అన్నారు మాష్టారు గారు. అది అక్షరాల నిజం.

ఎంత భాగ్యవంతుడైన తినేది అన్నమే గదా? కడుపు నిండినాక బంగారు పెడతానన్నా తినలేడు.

**నా బిడ్డలకు అన్న వస్త్రాలకు లోటు చేయను అని హామీ ఇచ్చారు. ఇక తక్కిన వన్నీ లేకున్నా ఏమి ఫరవాలేదు!**

**బాబాను చింతించే మనస్సు ఉంటే అంతా ఆనందమే.**

ప్రక్క గ్రామంలో ఆరతులప్పుడు గంటలు కొడుతున్నారని, సాయి ఆరతుల్లో వారి మందిరం ముందు డోలు, భాజంత్రీలు ఉన్నాయని వ్రాసారు గదా. డోలు, భాజంత్రీలు ఉంటే అవి లయ బద్ధంగా మనం పాడే పాటకు అనుగుణంగా మ్రోగిస్తారు గాని ఇష్ట మొచ్చినట్లు గంటలు కొట్టినట్లు ఉంటాయా. గంటలు కొట్టేవాళ్ళు పాపం మూటగట్టుకుంటారని నేను వ్రాసినట్లు చెప్పు. షిరిడి, శ్రీ వెంకయ్యస్వామి ఇతర మహాత్ములు మందిరాలలో లేనిది ఆ మందిరములో చేస్తే గొప్ప అవుతుందని వాళ్ళ భావమయి ఉంటుంది. ఆరతి సమయంలో గంటలు కొట్టవద్దని చెప్పండి. అంటే ఆరతి జరిగేటప్పుడు ఆరతి ముందు ఇదు దెబ్బలు కొట్టి ఆరతి మొదలు పెట్టబోతున్నట్లు దూరములో ఉన్న వాళ్లకు తెలుపడ మన్నమాట. ఆరతి జరిగినంత సేపు ఎవరో ఒకరు అప్పుడప్పుడూ కొట్టడం తప్పు.

శ్రీ స్వామి మీకు చింతలు లేకుండా చేయాలని ప్రార్థిస్తున్నాను.

ఆలోచన రాకుండా నిరంతరం మనసు మీద ధ్యాసను ఉంచటమే. ఏ ఆలోచన లేకుండా ఉండాలని (శ్రద్ధకు) ఏమరు పాటు లేకుండా ఉండడమే.

**ఆధ్యాత్మిక బాటలో శక్తినంతా వినియోగించి కృషి చేస్తే గాని ఫలిత ముండదు. ఎన్ని అపవాదు లొచ్చినా ధైర్యంగా నిలిచినప్పుడే సాయి పై మన విశ్వాసం ధృఢంగా ఉన్నట్లు గుర్తు అది మరువవద్దు.**

మీకు శాంతి ప్రసాదించమని శ్రీ స్వామి వారిని ప్రార్థిస్తూ

మీ పె.సుబ్బరామయ్య.

---

ఏదో జీవులకు ఉపకారం చేసేది చేస్తూనే ఉన్నాము. ఆ జీవి రూపంలో సాయి యే ఉన్నారన్న తీవ్ర ఎరుక తో చేస్తే అనంతమైన పుణ్యం వస్తుంది. అన్ని జీవులలో వెంకయ్య ఉన్నాడని వ్రాసుకోయ్యా అన్నారు శ్రీ స్వామి వారు. ఏ ప్రాణిని ఆదరించినా నన్నే ఆదరించినట్లు అన్నారు సాయి. అంతకంటే గూడా త్రికరణ శుద్ధి గల నామ జపం గొప్ప పుణ్య కార్యం. మీ కష్టాలను తలచుకొని బాధపడే దాని కంటే వాటినే ఆధారంగా చేసుకొని బాబాను స్మరించి ఈ ఊబిలో నుండి బయట పడే తీవ్ర ప్రయత్నం చేయండి. **మీరు మీ బిడ్డలకు చక్కని సంస్కారాలు, అలవాట్లు నేర్పించే ప్రయత్నం చేయండి. ఆస్తి పాస్తులు ఇవ్వలేక పోతున్నామనే చింత పూర్తిగా**

**వదలండి.** ఏ జీవికి ఎప్పుడు ఏమి రావాలో అవి వచ్చి తీరుతాయి. మనం ఇచ్చినవి వారికి సంతృప్తినిస్తాయా? మానవుడిచ్చింది నిలువదు భగవంతుడు ఇచ్చింది తరగదు అన్న సాయి మాట మరువకండి.

మానవుడు తరించాలంటే కష్టాలే గొప్ప వరాలంటారు మాష్టారు. **కష్టాలు వచ్చినప్పుడు అందరూ ఏడుస్తూ కూర్చుంటారట. చక్కని గురు భక్తుడు ఆ కష్టాలనే తనకు సద్గురువు అనుగ్రహించిన వరాలని తలచి వాటి వల్ల అనుక్షణం దైవ స్మరణ మరువకుండా సాగించి ముక్తి పొందుతారు అంటారు మాష్టారు.** వారలా చేసారు. మనలను అలాగే చేయమంటారు.

4. శ్రీ స్వామి వారి దగ్గర ఉండాలంటే మీకు ఇబ్బందే లేదు. ఇప్పుడు శ్రీ సాయి మాష్టారు నిలయం లో అలమరాలు తలుపులు పెట్టాము మీరు రెండు తీసుకొని వాటిలో మీ సామాను భద్ర పరుచుకోవచ్చు.

5. నీ మీద అపవాదులు వేసారన్నారు. అదంతా మీ మంచికే సాయి అలా చేయిస్తున్నారు. నిరపరాధులను దూషిస్తే దూషించిన వారి పుణ్యం దూషణకు గురైన వారికి వస్తుందట. దూషణ అనుభవించిన వారి పాపం దూషించిన వారు తీసుకుంటారట. ఇది నూటికి నూరు పాళ్ళు సత్యం. (వార్తాలాపం).

6. మందిరంలో సేవ చేసే ఆమెకు బాబా డబ్బు ఇచ్చేందుకు ఎవరూ ఆక్షేపణ చెప్పకూడదు. బాబా డబ్బు లేకుంటే మనమైనా కాస్త వేసుకొని ఇవ్వాలి. తప్పక ఆమెకు ఇవ్వండి. నా వాటా గా 50 రు || పుస్తకాల డబ్బు లో తీసి ఇవ్వండి.

మీరు త్వమేవ మాతాచ, పితా త్వమేవ అనే శ్లోకం మరచి పోవద్దు. నీవు చూసేదంతా కలసి నేనే అనే బాబా మాట ఆచరణలో పెట్టండి. **మీకు కష్టాలు కలిగించే వారి ఎడల ఎలాంటి ద్వేష భావము రాకుండా చూసుకోండి. పైకి కాదు. అంతరాత్మలో మీ మనసు మీకు సాక్షి. బాబా నా ప్రారబ్ధం త్వరగా పూర్తి అయ్యేటట్లు చేయకూడదా ? నాకు శాంతి, తృప్తి, ఆనందం ఈ జీవితంలో ఎప్పుడు చూపుతారు అని మాత్రమే ప్రార్థించండి. ఇది చేయండి అది చేయండి అని అడగటం దండుగ. నాకేది మంచిదో అది నాకంటే మీకే బాగా తెలుసు. నా మంచిని కోరే ఓ దేవా ! నిన్నే నేను శరణు పొంది నీ ఆజ్ఞలను పాటించే టట్లు చేయండి అని ప్రార్థన** చేస్తూ నిత్యం 108 ప్రదక్షిణలైన మందిరంలో కుదరకుంటే ఇంట్లోనైనా చేస్తుండండి. కుర్చీలో పటం పెట్టి ఇంట్లో అయితే ఒక అరగంట టైం పెట్టుకోండి.

శ్రీ స్వామి వారి కృప సదా మీ కుండాలని ప్రార్థిస్తూ,

మీ. పె. సు.

---

Om

గొలగమూడి

25-11-98

చిరంజీవులైన నారాయణమూర్తి మరియు లక్ష్మీగార్లకు, శ్రీస్వామివారి ఆశీస్సులు సదా ఉండాలని ప్రార్థిస్తూ పెసలసుబ్బరామయ్య వ్రాయడం.

మీ జాబు చేరింది. చాలా సంతోషము. మీరు మీ ధ్యాసంతా చదువు మీద కేంద్రీకరించండి. ఇది మనకు బాబా ఇచ్చిన పని. దానిని శక్తి వంచన లేకుండా చేసి వారికి సంతోషం కలిగించాలి. అంతేగాని పారాయణలు పూజలు అని చదువు మీద శ్రద్ధ తగ్గితే బాబా నవ్వుతారు. ఇంటి పరిస్థితులను మనసులోకి రానీయకూడదు. అబ్రహాంలింకన్ కూలివాని కుమారుడు. తండ్రి పుస్తకాలు చదవద్దని మూల వేశాడు. కానీ ధృడమైన పట్టుదలతో తండ్రికి తెలియకుండా "LAW" చదివి ప్రెసిడెంట్ ఆఫ్ అమెరికా అయ్యాడు. పట్టుదల అంటే ఎలా ఉండాలో అబ్రహాంలింకన్ మనకు ఆదర్శము. మా అమ్మ కడు బీదరాలు. ఏ పూట వడ్లు ఆ పూట దంచి మాకు అన్నం పెట్టింది. నా పట్టుదలతో నేనే చదివి పైకి వచ్చాను. **మానవునకు శ్రద్ధ, పట్టుదల ఉండాలి, కానీ ఇతరులు ఇలా జీవిస్తున్నారే అలా మనం లేమే అనే ధోరణి వస్తే మనకు శ్రద్ధ పట్టుదల లేవని లెక్క. విద్యార్థికి 1)జీర్ణవస్త్రం 2 )మితాహారం 3) కాకదృష్టి 4) బకధ్యానం ఉండాలి.** వీటిని దృష్టిలో పెట్టుకుని ఫస్ట్ క్లాసు కాదు, స్టేట్లో ర్యాంకు సాధించాలనే ధ్యేయంతో కృషి చేయండి. సాయి మెచ్చుకుంటే మానవులు ఎవరు అడ్డు పడలేరు. మా అన్న నాకు ఆస్తి చిల్లిగవ్వ ఇవ్వకుండా నా భార్యను, ఇద్దరు బిడ్డలను నాకు ఇచ్చి పంపారు. నా చదివే నా ఆస్తి అయింది. సాయి యే నాకు తోడు. మన పట్టుదలే మన స్నేహితుడు. అలా సాగితే సాయి ఆశీస్సులు పొందుతాము.

సాయి కృప కలగవలెనని ప్రార్థిస్తూ

మీ

పెసల సుబ్బరామయ్య

---

om

గొలగమూడి

1 – 10-99

పూజ్య గురు బంధువులైన భవానిగారికి,

పె.సు. శ్రీస్వామివారి ఆశీస్సులు తెలుపుతూ వ్రాయడం –

మీరు నా కేమీ బాధ కలిగించరు. అప్పుడప్పుడూ లెటర్ వ్రాయండి. మీ మనసులో బాధంతా వ్రాయండి. వ్రాస్తే కొంత బాధ నివారణవుతుంది. ***ఆ లెటరు సమాధిపై ఉంచగానే మీకు కొంత ఊరట కలుగుతుంది.*** గనుక వెంటనే సుదీర్ఘంగా విపులంగా ఎన్ని టావులైనా వ్రాయండి. నిదానంగా చదువుతాను. అమ్మగారి ఆరోగ్యం ఇప్పుడెలా ఉంది? మీ ఆరోగ్యం బాగుందా? అమ్మాయి గొంతు బాధ ఎలా ఉంది? అబ్బాయి క్షేమమేనా? ***కష్టాలు అనుగ్రహానికి గుర్తు – ఆచార్య భరద్వాజ గారి మాట ఇది.***

కుంతీ దేవి గారు – ఓ కృష్ణా! ఎప్పుడూ కష్టాలే ప్రసాదించు. అప్పుడు ఏమారకుండా నిన్ను స్మరిస్తాను అంటుంది.

మీకు తెరిపి ఇస్తే బాబాను మరచిపోతారని ఎడతెగ కుండా, తెరిపి లేకుండా కష్టాలలోనే ముంచేస్తున్నారు. మంచంలో నుండి కదలలేని అమ్మగారిని ప్రతి నిమిషం ఆదర్శంగా తీసుకోండి. వారితో మనం సాటి వస్తామా? అని అనవద్దు. అంతటి గొప్ప ఆపదలో నున్న వారిని గూర్చి ఆలోచిస్తుంటే కొంతైనా ఉరట కలుగుతుంది. ఆమె గారికి ఎవరుండారు. అమ్మ అక్కలు చెల్లెండ్లు, అన్న తమ్ములు అందరూ దూరమయ్యారు. బిడ్డకు పెండ్లి చేసి అత్తగారింటికి పంపింది. నడి మంచంలో కూర్చొని ఉండే ఆమెను ఏ మనాలి. ఈ మధ్యలో భక్తుల తగవులు. ఎటు మాట్లాడినా ఇబ్బందే. ఈ తగవులలో ఆత్మీయులు కొందరు దూరమవడం. అయితే **మీ కష్టాలు మీకు గొప్పవే. కానీ మానసికంగా బాధపడ్డా అనుభవించాలిసిందే. బాధ పడకుండా సంతోషంగా అనుభవిస్తే పోలా. *రిక్షా తొక్కాలని నామొఖాన వ్రాసి ఉంది. సంతోషంగా తొక్కితే పోతుంది. అట్లా కాకుంటే ఏడుస్తూనైనా తొక్కాలిసిందే గదా.*** మీరు లెటరు విపులంగా బాధంతా వ్రాయండి.

ఆశీస్సులతో

పె.సు.

సుధాకర్, రాజుగారు ఎలా ఉన్నారు? అంతా వ్రాయండి.

---

Om

గొలగమూడి


25-11-98

శ్రీమతి భవాని గారి కి శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా ఉండాలని ప్రార్థిస్తూ పెసల సుబ్బరామయ్య వ్రాయడం.

మీ స్నేహితురాలు కోరిన అఖండ దీపం లోని వత్తి ఈ కవరులో పంపుతున్నాను. ఆమెకు అంద జేయ వలసినది.

పూజ్య పాదులు శ్రీ భరద్వాజ మాస్టర్ గారు చెప్పిన మాట వేదవాక్కు. " కష్టాలు అనుగ్రహానికి గుర్తు". ఈమాట సదా గుర్తుంచుకోండి. **మనం ఈ మాత్రమైనా భగవంతుని సేవ చేయగలుగు చున్నా మనేదే దేవుని యొక్క కృపకు గుర్తు.** మీ కంటే ధనవంతులు ఎందరో ఉన్నారు. వాళ్లంతా కార్లలో మోటారు సైకిల్ పైన తిరుగుతూ అసలీ నరజన్మ ఎందుకు వచ్చిందో తెలియక అంధ జీవితాన్ని విలాస జీవితాన్ని గడుపుచూ భగవంతుడు మనకు అనుగ్రహించిన సర్వ సంపదలను మాత్రమే కాక శారీరక శక్తులను కూడా వృధా చేయుచున్నారు. మీరు సత్సంగం చక్కగా చేయండి. అది కేవలం మీ ఉన్నతి కొరకు భగవంతుడు అనుగ్రహించినది గా హృదయ పూర్వకమైన ప్రేమతో భావించండి. అచంచలమైన దీక్ష, బ్రహ్మచర్యం, జిహ్వా చాపల్య రాహిత్యము, ఎక్కువ కాలము భగవంతుని స్మరణ లో గడపడం, అన్నం వండే దగ్గర నుండి, ఇల్లు చిమ్మడం, బిడ్డలు పెంచడం, సర్వము ఆయన మనకు అనుగ్రహించిన ఆయన సేవ అని భావించి ప్రేమతో చేస్తుండండి. **ఇది నాకు కావాలని ఆ బాబాను అడగకుండా ఉండడము ఉత్తమమైన సాధన. నీ ఇష్టం వచ్చినట్లు నడిపించమని ప్రార్థించండి.** ఆస్తిపాస్తులు బిడ్డలకి ఎట్లా అని చింతించవద్దు. మాకు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

నాన్నగారు ఉన్నన్ని రోజులు మా అమ్మ నిత్యం వడ్లు దంచి మాకు వండి పెట్టేది. హరిజన వాడలో గంపలో తీసుకుపోయిన సామానులు అమ్మి తెచ్చిన వడ్లు దంచి మాకు అన్నం వండి పెట్టేది. మరి ఈనాడు ఇంత ప్రయోజకుల మైనా మంటే అది మా తల్లితండ్రులు మా కిచ్చిన ఆస్తిపాస్తుల వలన వచ్చిందా ? **గనుక నీవు నీ బిడ్డల భవిష్యత్తు ఎట్లా ఆస్తిపాస్తులు లేకుంటే అని చింతించవద్దు. వారికి మంచి సంస్కారము చక్కని విద్యా బుద్ధులు నేర్పించు. నీ రెక్కల కింద పెంచి పెద్ద చెయ్యి. ఇతరులకు సహాయం చేసే బుద్ధిని వారికి ఉగ్గు పాలతో పెట్టిన విద్యగా చేస్తుండు. ఏ వస్తువునే గాని, ధనమునే గాని వృధా చేయరాదనే సంస్కారము నేర్పు. ప్రతి వస్తువు భగవంతుడు సృష్టించినదే. అది మన చేతికి భగవంతుడి ఇచ్చింది. తోటి మానవులకు అది లేని వారికి అందించే దానికి కానీ, దానిని మితిమీరి అనుభవించేందుకు కాదనే విషయం వారికి బాగా నేర్పు.** బాబా ఏమి చేశారు. తన బిక్షతో జీవిస్తూ తన నాశ్రయించిన వారికి సర్వ సౌకర్యాలు అమర్చేవారు. అర్ధరాత్రి వచ్చిన అతిథులకు అన్నం పెట్టమని రాధాకృష్ణమాయి ఇంటికి పంపేవారు. ఎన్నో మిఠాయిలు పండ్లు వస్తే బిడ్డలకు పెట్టేందుకు భక్తులకు ఇచ్చేవారు. మనము అలాగే ఉండేందుకు ప్రయత్నించాలి. అందరిని మంచి వసతి గృహాలకు పంపి తను మాత్రము పాడుబడ్డ మసీదులో ఉన్నారు. **అది మనము నేర్చు కోవలసినది. ఇతరులకు ఇవ్వడంలో సంతోషం పొందాలి. అప్పుడు దైవ కృప కలుగుతుంది**. చిన్నప్పుడు మా మేనత్త ఇచ్చిన పాత గుడ్డలు నేను హుందాగా ధరించి సంబరపడే వాడిని. మరి ఇప్పుడు కొత్త బట్టలే ఒకరికి ఇవ్వగలిగే స్థితిలో ఉన్నాను. ఇది మా తల్లిదండ్రులు నా కిచ్చిన ఆస్తిపాస్తులు వల్లనా అమ్మా! 11వ క్లాసు (SSLC) పాసై పది రూపాయలు తీసుకొని మా తల్లి గారి ఆశీస్సులతో మద్రాసు వెళ్లాను. ఆ పది రూపాయలు రాను పోను చార్జీలకు సరిపోతాయి. మరి మద్రాసులో హాస్టల్లో చేరేందుకు తిరగాలి. చార్జీలకు డబ్బు లేదు. కాలినడకే. అన్నం అసలు లేదు. అలాంటి స్థితిలో నుండి ప్రస్తుత స్థితికి ఎదిగాను. ఇది కేవలం దైవ కృపే. **ఆ దైవ కృపకు ఒకటే కారణమని నా నమ్మకం. చిన్ననాటి నుండి ఎందుకో తెలియని దైవభక్తి.** గ్రామములోని పాడుబడ్డ దేవాలయంలోని శ్రీరాములు విగ్రహానికి తోటి పిల్లలందరినీ తీసుకుపోయి అభిషేకం చేసేది. అలాగే గ్రామ దేవతకు చేసేది. సాయంకాలం గరుడ గుమ్మం తీసుకుని ఇంటింటికి తిరిగి నూనె భిక్ష ఎత్తి దేవాలయంలో దీపం పెట్టే వాళ్ళము. మమ్మల్ని చూసి ఒక భజన బృందం తయారయింది. మాకు ఒక హరిజన టీచరు వచ్చారు. మా పుస్తకాలు చూసి ఆయన మహా ఆశ్చర్యచకితుడై పోయాడు. వాటిని ఎంత జాగ్రత్తగా వాడే వాడినో. ఆయనే నన్ను పై చదువులు చదవమని ప్రోత్సహించి, మా వాళ్లు ఆర్థికంగా అసక్తులు అయితే అన్నం తినకుండా నిరాహారదీక్ష చేయమని సలహా ఇచ్చారు. అలా చేస్తే విధిలేక ఒకసారి ఏడో తరగతిలో చేర్చారు.

ఇదంతా ఎందుకు చెప్పానంటే మనం చేసేది ఏమీ లేదు. అంతా దైవ ప్రేరితమే. మీరు చింత పడవద్దు అని చెప్పేందుకు.

ఆశీస్సులతో

పెసల సుబ్బరామయ్య.

శ్రీ స్వామివారు చెప్పింది ఎంత సత్యమో " ఆశ పోతే అంతా పోతుండ్లాయ్యా" . ఒకరోజు ఒక ఆమె శ్రీ స్వామివారి వద్ద చీట్లు వేసింది. అందులో తన ఆశకు భిన్నంగా చీటీ వచ్చింది. శ్రీ స్వామివారిని కాదనలేక చాలా స్వల్పంగా శ్రీ స్వామి వారి ఆజ్ఞ నామమాత్రంగా నెరవేర్చి, ఆ తర్వాత తన ఇష్టం నెరవేర్చుకుంది. అది ఎంత అపచారము వారికి తెలియదు. అసలు చీటీలు పెట్టి ఆ మహనీయుని

సలహా కోరడం ఎందుకు? తన అభీష్టమునకు భిన్నంగా వస్తే ఎట్లా అనే ఆలోచన ముందే ఉండాలి. తీరా వారు ఆజ్ఞాపించాక మనం వారి మాటను పాటించకపోవడం ఎంత అపచారం. మీరెప్పుడూ అలా చేయవద్దు.

---------------------------------------------------------------------------------------------------------------

ఓం

**<u>సార్ తో భక్తుల అనుభవాలు</u>**

నాగమణి గారు, దమ్మపేట వారి దీర్ఘ అనారోగ్య పరిస్థితి నుండి శ్రీ సార్, స్వామి ఏ రీతిగా రక్షించి స్వస్థత చేకూర్చిన దీ ఇలా వివరిస్తున్నారు.

నాకు సుమారు1982వ సంవత్సరం నుండి విపరీతమైన అనారోగ్యం అయ్యి ఆయాసము వల్ల ఊపిరి పీల్చుకోలేని పరిస్థితితో కాళ్ళు, చేతులు నిస్సత్తువ అయి ఏమి చేయలేని స్థితిలో ఉండేదాన్ని. ఎన్ని వైద్యాలకు లొంగక పోవటంతో ఎంతో దిగులుకు గురి అయ్యాను. 16 సంవత్సరాలు ఏ చికిత్సకు తగ్గక ఎంతో నిరాశకు లోనయ్యాను. ఏమి అనారోగ్యం వల్లనో తెలియలేదు. చేతబడి అనో, మరో కారణమో తెలియదు. ఉన్నట్టు ఉండి నిస్సత్తువ తో పడిపోయేదాన్ని. ఆ వ్యాధి ఎన్ని రోజులు ఉంటుందో తెలియదు. 20 రోజులు, ముప్పై రోజులు ఉండవచ్చు. అసలు కొన్ని సమయాలలో ప్రాణం ఉందో మళ్ళీ వస్తుందో తెలియని పరిస్థితి. అట్టి తరుణంలో శ్రీ భరద్వాజ మాష్టారి ఆశీస్సులతో సత్ సంగం చేసుకుంటున్న లక్ష్మి గారి తో పరిచయం ఏర్పడటం, సత్ సంగం లో బాబా గూర్చి, శ్రీ వెంకయ్య స్వామి వారి గూర్చి వినటం జరిగింది.

శ్రీ వెంకయ్యస్వామి వారి సమాధి గొలగమూడి లో ఉందని స్వామి, సాయి వేరు కాదని విని స్వామి సన్నిధిలో నా అనారోగ్యం నయం అవుతుందన్న ఆశతో వెళ్ళడం జరిగింది. నేను, మా చెల్లి (భవాని) వెళ్ళాము. అప్పటికి నేను వంట మొదలగునవి కూడా చేసుకునే పరిస్థితిలో లేదు. అవధూతలీల వ్రాసిన శ్రీ సుబ్బరామయ్య సార్ పరిచయం అయ్యి వారి సత్ సంగం వింటూ విశ్వాసం కల్గి అనారోగ్యం నయం కావటంకు సార్ సూచన కోసం అడిగాము. సార్ 40 రోజులు దీక్ష చేసి స్వామిని సేవించమని స్వామి తప్పక కరుణించి వ్యాధి నయం చేస్తారని చెప్పటమే కాక దీక్ష సమయంలో ఎలా ఉండాలో కూడా వివరించారు.

సార్ సూచనను అనుసరించి వ్యర్ధ సంభాషణలు ఏమీ చేయక ఉదయం, సాయంత్రం నేను, మా చెల్లి స్వామి సన్నిధిలో 108 ప్రదక్షిణలు తడి బట్టలతో చేస్తూ, స్వామి చరిత్ర 3 రోజులలో ఒకసారి పారాయణ చేస్తూ స్వామి సన్నిధిలో ఉండే వారము. సార్ అప్పుడే సాయి మాష్టర్ నిలయం ప్రక్క ఇంట్లోకి నివాసానికి మారారు. అప్పటి వరకు సార్ నివసించిన ఆశ్రమం వద్ద ఇల్లు మేము ఉండటానికి ఇచ్చారు శ్రీ సార్. అనారోగ్యం వల్ల కాళ్లు ఎంత నిస్సతువ అయినా స్వామికి ప్రదక్షిణలు మొండిగా చేసేదానిని. చనిపోయినా స్వామి సన్నిధిలో నే పోవాలని. సార్ కూడా అలాగే చెప్పేవారు మా వాళ్ళకు. ఆమె చచ్చి పోయింది అనుకోమని, ఇంటికి తిరిగి వెళ్ళటం గూర్చి తొందర పడవద్దని. కొద్ది రోజులలోనే వ్యాధి నెమ్మదించింది. కానీ సార్ స్వామి సెలవిస్తారని, స్వామి వెళ్ళమని చెప్పేవరకు వెళ్ళవద్దని, స్వామి ఆ వ్యాధిని నొక్కి పెట్టారు అని చెప్పారు. సార్ సలహాపై ప్రదక్షిణాలు చేస్తూ 40 రోజులు గడిపాము.


తరువాత ఇంటికి వెళ్లాలనుకునేటప్పటికి వ్యాధి తిరగబెట్టింది. సార్ కు చెబితే ఓర్పు వహించి స్వామి సన్నిధి లోనే ఉండి ప్రార్థించమని చెప్పారు. సార్ **“స్వామి తప్పక కరుణిస్తారని, పూర్తిగా నయం చేసి ఇంటికి వెళ్ళే సెలవు ఇస్తారని, చెప్పే వరకు స్వామితో తగువు లాడమని, పూలమాలలు దిగేసుకొని, అందరి ఆరతులు తీసుకుంటూ, పొంగలి ఆరగిస్తూ ఉన్నావు. నా బాధ తెలియటం లేదా నయం చేయమని ప్రార్థించ”** మనేవారు. ఇది వరలో ఎన్ని ప్రయత్నాలు చేసినా నయం కాని కారణం గాను, సార్ సత్సంగం కారణంగా స్వామి సన్నిధి వీడి నయం కాకుండా వెళ్ళాలి అనిపించలేదు. ఇలా మరో కొన్ని రోజులు ప్రదక్షిణలు, పారాయణ, సత్ సంగంతో గడిపాము. ఇంకా ఇంటికి వెళ్ళమని స్వామి సందేశం కాలేదు.

**సార్ కు మరల విన్నవిస్తే నిరాహారిగా ప్రార్థించమని, స్వామిని కన్నీటితో వేధించమని సలహా ఇచ్చారు.** అలా ఇంచుమించు 3 రోజులు ఏమి తినలేదు, తాగలేదు. **స్వామిని ఏడుస్తూ తిట్టడమే నేను చేసే ప్రార్థన.** ఆ రోజు సమాధి మందిరంలో కొంచెం కునుకు తీసినట్లయి సమాధి నుండి రామ లక్ష్మణులు, సీతాదేవి నడిచి వస్తున్నట్లు దర్శనం అయ్యింది. స్వామితో మరింత కోపం వచ్చి నా రోగం తగ్గించమంటే ఈ దర్శనాలు నా కెందుకు ? నా రోగం ఏమిటో చెప్పు అనీ ఏడ్చాను. ఆ రోజు **స్వామి కలలో కనపడి “ఇన్నాళ్ళ నుంచి ఉన్న రోగం ఒక్క సారే పొమ్మంటే పోద్దమ్మా?”** అన్నారు. ఆ తరువాత ఒకసారి కలలో ఈశ్వరుడు కనపడి వారి తలలోని గంగ కోనేటిలో పడుతున్నట్లు దర్శనం అయ్యింది. సార్ కు చెపితే **స్వామి కోనేటి నీరు గంగతో సమానం** అని అచ్చట స్నానం చేయమన్నారు.

సుమారు80 రోజులు అయ్యేటప్పటికి ఒక రోజు మావారికి కలలో “ఊరిలో వాళ్ళు ఇన్నాళ్ళు అయినా మీ ఆవిడ రాలేదా అని వారితో అంటుంటే, స్వామి కనపడి నువ్వు అవన్నీ పట్టించుకోక గొలగమూడి వచ్చి 25 రు. దక్షిణ వేయమని” చెప్పారు. వారు గొలగమూడి వచ్చి అలా చేసి నన్ను రమ్మంటే సార్ కల్పించుకొని “స్వామిని నమ్ముకొని పూర్తిగా తగ్గే వరకు, స్వామి సందేశం అయ్యే వరకు సేవించమని, రోగంతో వెళ్ళద్దని చెప్పటమే కాక ఆవిడ రాదు అని” చెప్పారు. ఇంకొద్ది రోజులు అలా సేవిస్తూ ఉన్నాము. ఒకరోజు విఘ్నేశ్వరుని ఆలయంలో బాహ్య పరిస్థితి సమయం తెలియకుండా 2గం|| గడిచాయి. స్వామి అప్పుడే(దృశ్యంగా)కనపడి “నీ కేమి ఫరవాలేదు” అని చెప్పారు. ఆ తరువాత ఒకరోజు ఆ వ్యాధి తీవ్రం అయ్యింది. ఇది వరకటి లా అసలు బ్రతుకుతుంది అన్న ఆశ లేనట్లు అయ్యింది. అప్పుడు సార్ స్వామి దారం, తీర్థం ఇచ్చారుట, కానీ నేను బాహ్య స్పృహలో లేను. స్వామి అప్పుడే దృశ్యంగా కనిపించి “నీ కేమి భయం లేదు “ అన్నారు. ఆ రోజు రాత్రే **స్వామి కలలో “ఈ మండలం అయ్యాక మీరు వెళ్ళవచ్చు” అన్న సందేశం ఇచ్చారు.** ఆ మండలం అయ్యిన తరువాత ఇంటికి వెళ్ళాము. ఇంక మరలా ఆ రోగం ఎప్పుడు రాలేదు. ఇలా మూడు మండలాలు స్వామి సన్నిధిలో ఉండేట్లు చేయటం సార్ కే చెల్లింది. లేకుంటే ఎప్పటికీ నా రోగం నాతోటే ఉండేదే మో. స్వామి ఆశీస్సులు, కృప పొందటానికి సార్ మాట పాటించటమే మార్గం అని అర్థం అయ్యింది. ఈలీల “మౌన బోధ” అనే సార్ వ్రాసిన పుస్తకంలో కూడా టూకీగా చూడవచ్చు.

అప్పటి నుండి రోజు ఆరతులు ఇచ్చుకోవటము, పారాయణ నా నిత్య కృత్యాలలో ఒకటి. ఈ మధ్య ప్రయాణాలలో కాశి వెళ్లి ఇక్కడ అవి(ఆరతులు) అక్కర లేదనే అశ్రద్ధతో శ్రీ విశ్వేశ్వర దర్శనము తప్ప చాలా సమయం వృధా గా గడిపి వేసాను. స్వామి కలలో దర్శనము ఇచ్చి “నా కిచ్చిన వేలి ముద్రల కాగితాలన్నీ గాలికి కొట్టుకుపోతున్నట్లు” చూపించారు. స్వామి “పట్టుకో! పట్టుకో!“


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అని హెచ్చరిస్తున్నారు. మరల శ్రద్ధతో పారాయణ, ఆరతులు చేస్తున్నాను. మనలను అనుక్షణము కనిపెట్టి మన చిన్నచిన్న తప్పులను ఇప్పటికీ సరి చేయటం ఎంతటి కృపో. వారి స్మరణ లోనే చివరి వరకు గడప గలిగే శక్తిని ఇమ్మని ప్రార్థిస్తూ

---P. నాగమణి, దమ్మపేట.

నాగమణి గారి సోదరి భవాని గారు, మక్కినవారి గూడెం, తన కష్ట కాలాలలో శ్రీ సార్, స్వామి ఏ రీతిగా రక్షించి నడిపించినదీ ఇలా వివరిస్తున్నారు.


నేను 1999వ సంవత్సరం లో మా అక్కకు అనారోగ్యం గా ఉన్నప్పుడు ఆమెకు సాయంగా గొలగమూడి లో 120 రోజులు ఉండటం జరిగింది. ఆ సమయంలో నాకు తెలియకనే లభించిన సార్ సాంగత్యం వల్ల స్వామిపై ఆధారపడటం ఆరంభింప చేసి నా తర్వాతి జీవితంలో వచ్చే క్లిష్ట పరిస్థితులకు సార్ సూచనలను, స్వామి వారి అండను ప్రసాదించి ధైర్యంగా నిలబడ గలిగేటట్లు చేశారు. అప్పటికి ఇంకా ప్రింట్ కాని "నాకు తెలిసిన మాస్టారు" పుస్తకం వ్రాత ప్రతి అంతా సార్ చదివి వినిపించి నా భావి జీవితంలో రాబోయే ఎన్నో పరిస్థితుల్లో, సమస్యల్లో స్వామిపై ఎలా విశ్వాసంతో ఆధార పడాలో చెప్పి ప్రిపేర్ చేసారనిపిస్తుంది.

ఆ తరువాత కాలంలో నాకు ఎన్నో విపరీత కష్టాలు ఒంటరిగా ఎదుర్కో వలసి వచ్చిన సమయంలో ఇది వరలో సార్ "స్వామిని (మనసులో) వేధించమని" చెప్పినవి గుర్తొచ్చి బాబాతో నీవు "సాఠె గారి భార్య స్థలం చూడకుంటే కొరడాతో కొట్టబోతే అమ్మాయి స్థలం చూడకుంటే ఏమైంది కొట్టాలా! అని చెప్పి ఆమెను రక్షించావే!", "నీ భక్తురాలి(నా) కష్టం తెలియట్లేదా!" అని కన్నీటితో మొర పెట్టుకోవటం జరిగింది. ఏడుస్తూ పడుకున్నాను. మరురోజు నాకు సుబ్బరామయ్య సార్ నుండి letter వచ్చింది. దాంట్లో శ్రీ సార్ ఇలా వ్రాసారు. "నీ ద్వారా స్వామి ఈ పవిత్ర కార్యం (సత్ సంగం) జరగాలని సంకల్పించారు". దమ్మపేట లక్ష్మి గారు మా ఊరైన మక్కిన వారి గూడెంలో(కామర్లకోట లోనూ) సత్ సంగం మొదలు పెట్టారు. నాకు నలుగురిలో మాట్లాడటం భయమైనా, సార్ letter తొ ఈ సత్సంగం అనే పవిత్ర కార్యం చేసే శక్తి వచ్చింది. స్వామి దయ వల్ల అచ్చటి భక్తులకు కూడా మంచి అనుభవాలు జరిగాయి. ఒకసారి (లక్ష్మిగారు) సత్సంగం చేస్తుంటే ఆ ఊరిలో బ్రాహ్మణులకు స్వామి కలలో కనపడి మా ఇంట్లో సత్సంగం జరుగుతోంది వెళ్ళమని చెప్పారు. ఇలా అందరు అనుభవాలతో, శ్రద్ధతో పాల్గొనేవారు. **నా కష్ట కాలంలో సార్ మాటతో ఆ సత్సంగం కొండంత అండ అయింది.**

కొద్ది నెలల తరువాత శ్రద్ధ తగ్గి ఏమి తేడానో తెలియదు. కానీ పారాయణ చేయాలని కానీ, సత్సంగం పూజ, ఏమీ శ్రద్ధ లేకుండా పోయింది. గుడికి కూడా వెళ్ళ బుద్ధి కాలేదు. కానీ ఎలా బయట పడాలో తెలియదు. అలా ఉండగా నేనేమీ చెప్పకే సార్ వద్ద నుండి letter. అందులో "ఇచ్చిన సదవకాశం వినియోగించుకోకుంటే చచ్చి బూడిదై రాలిపోతావు జాగ్రత్త !" అన్న సందేశం. చిత్రమైన రీతి అప్పటి నుండి అది హృదయంలో చొచ్చుకొని పోయి మరల శ్రద్ధగా పారాయణ, సత్సంగం సాగాయి. ఇలా ఎచ్చట నున్నా వారి సర్వజ్ఞత తొ సార్, స్వామి పై ఆధారపడేలా చేశారు.

మరోసారి మా అమ్మగారికి విపరీత అనారోగ్యమై చావు బ్రతుకుల మధ్య ఉన్నారు. ఎవరో గొలగమూడి వెళ్ళుతుంటే వెంకయ్యస్వామి దారం, విబూది పంపమని సార్ ని అడిగాను. సార్ దారం, విబూది పంపుతూ ఒక letter కూడా పంపారు. అందులో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

సందేశం " **ఆద్యాత్మికత అంటే సుఖానికి ప్రొంగక, ధు:ఖానికి కృంగక జీవితం సాగించటమే**". సార్ మాటలో ఉన్న శక్తి ఏమో అప్పటి వరకు ఉన్న బాధ పోయింది. ఏడుపు పోయింది. సార్ వద్ద నుండి letter రావటమే ఛార్జింగ్ ! సార్ ఇచ్చిన దారాలు మూడింటి లో ఒకటి మా అమ్మకు, మరి కొందారు వ్యాధిగ్రస్తులకు కడితే అందరికి నయం అయ్యాయి. వారి ప్రార్థన, తప శక్తి ఎంతటిదో.

మరో సమయంలో పిల్లల గూర్చి చింతలో ఉన్నాను. అప్పుడు సార్ స్వామిని అలా చేయి. ఇలా చేయి. అని అడగ కూడదు. స్వామి మా వైపు దృష్టి పెట్టి మిమ్మల్ని మీ వైపు నడిపించండి అని మాత్రమే ప్రార్థించాలి. ఆయనతో మనకు దారం (లింక్) తెగకుండా ఉండేందుకు ఇన్ని కొబ్బరికాయలు కొడతాను అలానే కాక ఇన్ని ప్రదక్షిణాలు చేస్తాను, ఇంత పారాయణ చేస్తాను అని దండం పెట్టుకోమని చెప్పేవారు.


అప్పట్లో మాకు ఇల్లు కొనాలని చూస్తున్నారు. ఈ పై సార్ మాటలు గుర్తొచ్చి మాకు శ్రేయస్కరమైతే మా వాళ్ళ తో కొనిపించు సాయినాథా అని చెప్పుకున్నాను. మా తమ్ముడు ఇల్లు కొన్నాడు. అప్పుడు మా అక్క గొలగమూడి లో ఉంటే సార్ తొ ఇల్లు కొన్నారని చెప్పమన్నాను. కానీ అది సరిగా అందక సార్ తొ ఇంట్లో ఉండటం గూర్చి చిట్లు పెట్టమని చెప్పింది. సార్ చీట్లు పెడితే ఆ ఇంట్లో ఉండ వద్దు అని వచ్చింది. ఇది వరలో నేను స్వామి వద్దు అన్నది చేస్తే ఎంతో బాధ అనుభవించాను. ఇప్పుడు ఏమి చేయాలి ? అని బాధ. అప్పుడు విద్యానగర్ సూర్యప్రకాశరావుగార్కి మాటల వరుసలో చెబితే స్వామికి గుండంలో ఒక కొబ్బరికాయ వేసి చెప్పుకుని వెళ్ళ మన్నారు. సార్ కి చెబితే తిడతారని, వద్దు అంటారని చెప్పకుండా ఆ ఇంట్లో స్వామి దీపం పెడితే దోషం పోతుంది అనే భావంతో సార్ ను అఖండ దీపంలో నూనే ఇమ్మన్నాను. సార్ ఒక దారం ఇచ్చి ఇంటి గడప వద్ద దారం కట్టి ఇంటికి స్వామే రక్ష అని ప్రార్థించు అనటమే కాక మీరు ఇంట్లో అఖండ దీపం పెట్టమని కూడా చెప్పారు. తర్వాత అలా చేసి ఆ ఇంట్లో ఇబ్బంది లేకుండా ఉన్నాను.

ఇలా ఎన్నో క్లిష్ట పరిస్థితులలో నాకు మా పిల్లలకు కూడా సార్ అండగా నిలిచి నడిపించారు. ఇప్పటికి నడిపిస్తూనే ఉన్నారు అనటాకి ఈ మధ్య జరిగిన ఒక్క ఉదాహరణ చెప్పి ముగిస్తాను. 09/06/2018 (శనివారం) న శ్రీ సార్ ఆరాధన గొలగమూడి లో పాల్గొని, స్వామిని దర్శించుకొని తిరిగి వచ్చాను. ఆరాధన లో సార్ వల్ల అనుభవం, సార్ సాంగత్యంలో సంతోషము, తృప్తి, సన్మార్గము పొందిన ఎందరో సార్ గూర్చి స్మరించు కుంటు పూజించు కొంటుంటే నాకు ఒక ప్రక్క ఉత్సాహము, మరో ప్రక్క కొంచెం బాధ కలిగాయి. సార్ అండ, సాంగత్యం, సూచనలు నాకు ఎన్నో విధాల ఇది వరలో లభ్యం అయ్యి నందుకు సంతోషము, సార్ గొప్పదనం తగినంతగా గుర్తించి సార్ సూచనలను చివరి వరకు అనుసరించే సాఫల్యం రానందుకు బాధ కలిగాయి. నిన్న (24-06-2018)న సత్సంగం లో కూడా సార్ గూర్చి తలచుకొని " మాష్టారి భోదామృతం" లో సార్ మాటలు చదువుకుంటూ **రాత్రి పడు కొనే ముందు "సార్ నేను కొనా వరకు మీ పై ఆధార పడనందుకు భాధగా ఉంది నన్ను క్షమించి దర్శనం ఇవ్వండి" అని భాధతోనే ప్రార్థించి పడుకోవటం జరిగింది. సార్ తెల్లవారుజామున దర్శనమిచ్చి వారు నిత్యసత్యులై మన మొర ఆలకిస్తారని మన శ్రద్ధను గుర్తిస్తున్నారని తెలపటం ఎంతటి ఆశ్చర్యమో.** కృతజ్ఞతతో సార్ సూచన మేరకు "ఇచ్చిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా" నడిపించమని ప్రార్థిస్తూ

---K. భవాని.



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

## ఈ నెల నుండి మన ఈ magzine లో అందరూ పాలు పంచుకునే క్రొత్త శీర్షిక ఆరంభం అవుతోంది

ఆరాధన రోజు సత్సంగాన్ని పురస్కరించుకొని శ్రీ సార్ గూర్చి ఆసక్తిగా అందరం అందరి అనుభవాలను తెలుచు కొనేందుకు సహకరించాలనే ఉద్దేశ్యంతో ఈ శీర్షిక ఆరంభం అవుతోంది. ఈ శీర్షిక క్రింద శ్రీ సార్ యొక్క ఒక్కొక్క సద్గుణము సూచించబడతాయి. ఆ సద్గుణాన్ని తలపుకు తెచ్చే మీకు తెలిసిన, అనుభవమైన లేదా గుర్తించిన సందర్భాలను, సంఘటనలను ఎవరికి వారు వ్రాసి కాని, ఆడియో రికార్డు చేసి కాని, SMST కు saimaster.sevatrust@gmail.com ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. అవి ఈ శీర్షిక క్రింద అందరితో పంచుకోవటానికి వీలు ఉంటుంది.

ఈ శీర్షిక ఆరంభము ఇచ్చట సార్ దైవ సంస్కారాన్ని స్మరిస్తూ ఆరంభిద్దాము. మొదటిసారిగా మాకు తెలిసిన ఒక అనుభవం ఇచ్చట పొందుపరచుచున్నాము.

### Theme 1: "కృతజ్ఞతకు మరో పేరు శ్రీ సార్"


సార్ కి ఉళ్ల పాలెం లో రాజగోపాల్ గారు సహోద్యోగి. ఇంగ్లీష్ అయ్యవారు. రాజగోపాల్ గారు చాల మర్యాదస్తులు, పరోపకార బుద్ధి కలిగినవారు. సార్, ఇంకొక టీచర్ కలిసి ఒకే రూమ్ లో ఉండేవారు. సార్ ఆహారం ఎక్కువ తీసుకునేవారు కాదు, అప్పుడప్పుడూ హోటల్లో బోండాలు తినేవారు. రాజగోపాల్ అయ్యవారు ఈ విషయం గుర్తించి సార్ కి చెప్పకుండా వంట సామాన్లు తీసుకు వచ్చి వంట నేర్పించారు.

ఒకసారి సార్ ఉళ్లపాలెం స్కూల్లో సరిగ్గా చదవలేదని ఒక అమ్మాయిని అరిచారు. విషయం తెలిసిన ఆ అమ్మాయి అన్నయ్య స్కూల్ కి వచ్చి సార్ ని నానా బూతులు తిట్టి వెళ్ళాడు. సార్ ఈ విషయం ఎవ్వరికీ చెప్పలేదు. అక్కడున్న అటెండర్ రాజగోపాల్ అయ్యవారికి చెప్పాడు. కొన్ని రోజులు అయిన తర్వాత సార్ కి చెప్పకుండా హెడ్ మాస్టర్ ఇంటికి తీసుకు వెళ్లారు. అక్కడ హెడ్ మాస్టర్ కి మొత్తం విషయం ఆయన చెప్పారు. హెడ్ మాస్టర్ సార్ తో మాట్లాడి పంపించారు. తర్వాత ఆఖరి పరీక్షల అప్పుడు హెడ్ మాస్టర్ ఆ అమ్మాయికి హాల్ టికెట్ ఇవ్వలేదు. వాళ్ళ అన్నయ్యని తీసుకు వచ్చి సార్ కి క్షమాపణ చెప్పమని ఆదేశించారు. ఆ అమ్మాయి వాళ్ళ నాన్నని తీసుకు వస్తే, మీ అన్నయ్యను తీసుకురమ్మంటే మీ నాన్నను తీసుకు వచ్చావే అని అరచి పంపించేసారు. తర్వాత వాళ్ళ అన్నయ్యను తీసుకు వచ్చి సార్ కి క్షమాపణ చెప్పిన తర్వాతనే ఆ అమ్మాయికి హాల్ టికెట్ ఇచ్చి పరీక్ష రాయించారు.

సార్ రాజగోపాల్ అయ్యవారు చేసిన ఈ మేలు లను సార్ ఏనాడూ మరిచిపోలేదు. సార్ కి 65 సంవత్సరాల వయస్సులో కూడా రాజగోపాల్ అయ్యవారి గురించి వస్తే నుంచున్న వారు నుంచున్నట్లే గంటల తరబడి రాజగోపాల్ అయ్యవారు చేసిన సహాయం గురించి చెప్పేవారు. అయన చేసిన దానికి కృతజ్ఞతగా సార్ ఏం చేసారో ఇచ్చట కొంచెం వివరించు కుందాము.

సార్ శ్రీ స్వామి వారి వద్ద అనుభవం పొంది గొలగమూడి లో నివాసము స్వామి సేవకు అంకితము అయ్యి వాలంటరీ retirement తీసుకున్న తరువాత కూడా సార్ రాజగోపాల్ అయ్యవారి సాయాన్ని మరచిపోలేదు. కృతజ్ఞతగా

- రాజగోపాల్ అయ్యవారికి స్వామి సన్నిధి విలువ తెలిపి, గొలగమూడి లో ఉండేందుకు ఇంటి ఏర్పాటు స్వయంగా చేసారు. వారి ఇంటి నిర్మాణం పనులు సార్ అపుడప్పుడు స్వయంగా చేసేవారు, చేయించేవారు.
- కాలాంతరంలో రాజగోపాల్ అయ్యవారికి పక్షవాతం వచ్చి కాళ్ళు పట్టుకు పోతే సార్ స్వయంగా వైద్యం చేయించే వారు.
- రోజూ వారింటికి వెళ్లి స్వామి లీలలు చెప్పి, నామం వ్రాయించేవారు. తోడుండి బ్రహ్మం గారి మఠానికి సత్సంగానికి తీసుకు వెళ్లి మరల ఇంటిలో దింపే వరకు కూడా ఉండే వారు. వారి పక్షవాతం తగ్గాక కూడా రోజూ సత్సంగానికి ముందు వారింటికి వెళ్లి తోడ్కొని వెళ్ళే వారు. ఇలా కొన్ని సంవత్సరాల పాటు చేసారంటే ఏమి ఆశ్చర్యం లేదు. సార్ గొలగమూడి వచ్చేవారికి



ఎందరికో దైవమే అయినా చివరి వరకు వారితో చక్కటి స్నేహితుని గానే మెలిగే వారు. అతి సామాన్యం అయిన సహ ఉద్యోగి గానే ఎంతో సహ్యంగా మెలిగే వారు, రాజ గోపాల్ అయ్యవారు కూడా అలాగే చనువుగా వ్యవహరించే వారు.

**"కృతజ్ఞతకు మరో పేరు శ్రీ సార్"** అనే విషయమై సార్ తో మీకు తెలిసిన, అనుభవమైన సన్నివేశాలను పైన ప్రస్తావించిన రీతి అందరూ పాలు పంచుకోగలరని భావిస్తున్నాము.

## సార్ ప్రధమ అరాధనోత్సవము జూన్ 9, 2018 విశేషాలు

ప్రధమ అరాధనోత్సవము ఎంతో దివ్యంగా జరిగింది. జూన్ 9 వ తేదీన భగవంతుని అశీస్సులుగా చినుకులు ఉదయాన్నే భక్తులను పునీతులను చేసాయి. సూర్య భగవానుడు తన వంతుగా ఆ రోజంతా చల్లగా ఉంచి –మధ్యాహ్నం భోజనాలకు, సార్ కట్టించిన కట్టడాల సందర్శనానికి ఏమాత్రం ఇబ్బంది లేకుండా చేసారు.


సార్ అందరినీ చాలా చిత్రంగా తమ దగ్గరకు రప్పించుకున్నారు. ఉదాహరణకు వేణుగోపాల్ గారి తమ్ముడు సార్ ఆరాధనకు కలుస్తానని తన మిత్రుడైన నారాయణకు మూడు నెలల క్రింద చెప్పి మరిచిపోయాడు. జూన్ 8 వ తేదీన సార్ స్వప్న దర్శనం ఇచ్చి "మాట ఇచ్చి మరిచిపోయావే" అని హెచ్చరించారు. అంతే అతను ఆరాధనకు సార్ దగ్గరకు వచ్చి తన మాట నిలబెట్టుకున్నాడు (సార్ నిలబెట్టారు)

| సమయం మరియు సార్ కు చేసిన సేవ | విశేషాలు | స్మృతులు |
|---|---|---|
| జూన్ 8, ఉదయం సుమారు 8గం 40 ని\|\|లకు | చిన్న పెద్దల చేత సార్ వంటకు కావలసిన సామాన్లు కడిగిస్తున్నారు<br>పిల్లలు తమంత తామే వచ్చి పనులు చేసారు |  |

| | | |
|---|---|---|
| జూన్ 8, పూల మాలాలంకరణ | పూలమాలలతో సార్ సమాధి మందిర అలంకరణ |  |
| జూన్ 9, ఆరతి – అభిషేకం | అందరు భక్తులు సార్ తమకొక్కరికే సొంతమన్నట్లు ఎంతో జాగ్రత్తగా సార్ కి అభిషేకం చేయిస్తున్నారు |  |
| జూన్ 9, 6.45-7.15 సార్ సందేశం | https://drive.google.com/file/d/1cgH2rdBI98ugrY-4YkFFIJtYcaeQwEFg/view | • ఆశను ప్రయత్న పూర్వకంగా తగ్గించుకోవాలి<br>• ఆశ ఎంత తగ్గుతుందో అంత ప్రక్కవారి మాట వినటం వస్తుంది |
| జూన్ 9, 7.15-7.40శ్రీ వేణుగోపాల్ సార్ సత్ సంగం | సార్ ఇప్పటికి పలకటం, సాయి మాస్టర్ సేవట్రుస్ట్ బాద్యత నిర్వర్తింప చేయటం, అమ్మగారిని, ఆశ్రితులను పెట్టుకుని ఉండటం గూర్చి చెప్పారు. | వేణు గోపాల్ గారు సమాధి అనంతరం కూడా సార్ ఎలా మనను పై వారి దృష్టి పెట్టి ఎలా నడిపిస్తున్నారో, ఎలా అవసరమైనప్పుడు వారికై వారె పలుకు తున్నారో చెపారు. సాయి మాస్టర్ సేవ ట్రస్ట్ కార్యక్రమాలను, తననాశ్రయించిన భక్తులను ఎలా కనిపెట్టుకొని ఉన్నారో కూడా అనుభవాలతో చెప్పారు. |
| జూన్ 9, 7.30-8.00 సాయి సార్ జీవిత భోద సత్సంగం | సార్ జీవిత పర్యంతం ఏమి ఆచరించి చుపిమ్చారో, గురు సేవ ఎలా చేసారో, వారి జీవిత విధానం ద్వారా మాత్రమే కాక భోధల నుండి మరల మరల మనలో ఆశించిన మార్పు ఏమిటో దానికి మార్గము స్మరించు కున్నం. | https://drive.google.com/file/d/0Bz7YAOL2Di-HZ1p3TzJwVXZKS1hiZ1VFdWV0UHlGVzNtWU53/view?usp=sharing |



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్




శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

| | | |
|---|---|---|
| జూన్ 9, 9.30-10.00 సార్ సాముహిక పూజ | సార్ జీవిత చర్యలను, లీలలను వివరించుకుంటూ అందరి భక్తులను కలుపుకుంటూ చైతన్యవంతమైన పూజ.<br>అభిషేకం మొదలు పెట్టటం లేట్ అయ్యాక సార్ పూజ ఉండదను కున్న సమయంలో పూజ కార్యక్రమాన్ని ముందరకు తీసుకు వచ్చి 30 నిముషాలు సార్ ప్రసాదించి కృప వహించారు. |  |
| జూన్ 9, 10.30-12.00 సార్ సామూహిక సమాధికి రుద్రాభిషేకం, | సార్ అంతటా ఉన్నారనేది మంత్ర రూపంగా చెప్పుకుంటూ సార్ కి రుద్రాభిషేకం చేయించిన వైనం అద్భుతం | • భక్తులు అందరూ నామస్మరణతో సార్ ని అభిషేకించారు<br>• సార్ అంతటా ఉన్నారని చెప్పటానికేమో ప్రసాదం అమృతమయం లాగా ఉందని ఒక్కొక్క భక్తులు ఇచ్చిన దానికన్నా అడిగి మరీ ఎక్కువ తిన్నారు |
| జూన్ 9, 10.30-12.00 సార్ సామూహిక సమాధికి రుద్రాభిషేకం, | సార్ అంతటా ఉన్నారనేది మంత్ర రూపంగా చెప్పుకుంటూ సార్ కి రుద్రాభిషేకం చేయించిన వైనం అద్భుతం.<br>• భక్తులు అందరూ నామస్మరణతో సార్ ని అభిషేకించారు<br>• సార్ అంతటా ఉన్నారని చెప్పటానికేమో ప్రసాదం అమృతమయం లాగా ఉందని ఒక్కొక్క భక్తులు ఇచ్చిన దానికన్నా అడిగి మరీ ఎక్కువ తిన్నారు |  |
| 12:00 మధ్యాహ్న ఆరతి | భక్తులు అందరు శ్రద్ధ, ఉత్సాహంతో పాల్గొన్నారు. |  |
| 12.30 మధ్యాహ్న సార్ ప్రసాదం - సాయి మాస్టర్ నిలయం లో భోజనాలు | సార్ 2000 లో స్వామి ఆరాధనకు భోజనాల బాదరబంది వద్దునుకున్న స్వామి చిత్రంగా నాగమణి గారిని (దమ్మపేట) తెప్పించుకొని చేయించారు. ఇప్పటికి అలాగే సత్సంగా సభ్యులు నాగేశ్వర రావు గారు, నాగమణి గారు దమ్మపేట నుండి రావటం పూర్తి వంట కార్యక్రమం జరగటం స్వామి కృపే. మధ్యాహ్న భోజనాలను |   |

| | | |
|---|---|---|
| | నామస్మరణతో తయారుచేస్తున్న దమ్మపేట నాగమణి గారు, నాగేశ్వరరావుగారు | |
| 2..30-4.00 సత్సంగం | https://drive.google.com/open?id=1KDTrOAnc86GofhSpgyEGLEFu_stB57Um | సత్సంగం లో కొన్ని థీమ్స్ ఇచ్చి వాటికీ అనుగుణంగా సార్ చేసిన పనులను, లీలలను భక్తులు పంచుకోవటం<br>• కృతజ్ఞత కు మరో పేరు సార్<br>• పరోపకారార్థం మిదం శరీరం<br>• శ్రమతో సేవ<br>• శరీర ఇంద్రియం ప్రాణం ... సర్ ఆచరణ |
| 4.00-4.15 సార్ ఇంట్లో సార్ కు నీరాజనం | బయటకు వెళ్ళే ముందు సార్ కు చెప్పటం అందరి పరిపాటి. నగరోత్సావనికి ముందు సార్ పాన్పుపై సార్ కు అద్ది పెట్టి నీరాజనం ఇవ్వబోతున్న అమ్మగారు. |  |
| 4.15-6.00 సార్ తో సార్ కట్టించిన కట్టడాల సందర్శనమునకు సార్ అడుగులలో భక్తుల అడుగులు | నీరాజనం.... భక్త బృంద నీరాజనం..... ప్రేమను పంచిన సర్ కు నీరాజనం.... అడుగడునా నీరాజనం.... సద్గురువుకు నీరాజనం..... దాదాపు 50 మంది భక్తులు నామ సంకీర్తన చేస్తుంటే సార్ సైకిల్ మీద వెళుతూ, వారిని నడిపిస్తూ సార్ చేపట్టిన నిర్మాణాలు బ్రహ్మంగారి మఠం, స్కూల్, సాయి మాస్టర్ ఆశ్రమం – రెండవ భవనాన్ని చూపించారు.<br><br>సార్ సత్సంగం బ్రహ్మం గారి మఠం దగ్గర చెపుతుంటే ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఆలకించారు.<br><br>నరేష్ అనుభవం అందరితో సాయి మాస్టర్ స్కూల్ వద్ద పంచుకున్నాడు:<br>https://drive.google.com/open?id=1owNdOiz-Gf8UgpNt3CKgvmA47AAhsRI0 | సార్ సత్సంగం (బ్రహ్మంగారి మఠం దగ్గర వీడియో)<br>https://drive.google.com/file/d/1nT3ZlOKwcxiXCh9J9suyjedx8IgmB6hZ/view?usp=sharing<br> |

| | | |
|---|---|---|
| 6.15-7.00 సాయం ఆరతి | తెరిపి లేని భగవాత్ సేవలో ఈ రోజు అందరు సంతోషంగా, ఉత్సాహంగా పాల్గొంటునే ఉన్నారు. | |
| 7.00-8.00 సార్ స్మృతులు, వీడియో ప్లే | సార్ బ్రహ్మం గారి మఠం ఎదురు బిల్డింగ్ కట్టేటప్పుడు ఎంతో ఇష్టంతో చేసిన సేవ. అప్పటి సార్ వయస్సు 72 సంవత్సరాలు మాత్రమే. అందరి కంటే ముందర సార్ సేవకి/శ్రమకి రెడీ గా ఉంటారు. వివిధ సందర్భాలలో ద్రైవికంగా రికార్డు అయిన సార్ స్మృతులను వీక్షిస్తూ భక్తులు బాగవాత్ స్మృతిలో సేద తీరారు. |  |
| 8.30-9.00 పిల్లల నృత్య –గీత సేవ | భక్తుల పిల్లలు, కొంతమంది సాయి మాస్టర్ విద్యాలయం స్కూల్ పిల్లలు తమకి వచ్చిన గురుగీత, భగవద్గీత, భక్తి శ్లోకాలతో, నృత్యాలతో తమ వంతు సార్ కి సేవ చేసుకున్నారు. భక్తులందరూ ఎంతో సంతోషంగా వీక్షిచ్చారు. తమ ద్రైన ఆరాధనతో సార్ ను మెప్పించటానికి సిద్ధమవుతున్న పిల్లలు, పెద్దలు. |  |
| 9.00-9.15 సేజ్ ఆరతి | | సార్ వద్ద ఆ రోజుకు సెలవు తీసుకున్నారు. |
| 9.15-9.45 రివ్యూ అఫ్ ఆక్టివిటీస్ | కొంతమంది భక్తులు నిస్సంకోచంగా ఏర్పాట్లు ఎలా జరిగాయి, ఏవి ఎలా మెరుగు పరుచుకోవాలో చెప్పారు. | • ప్రతి కార్యక్రమం నిర్వహణలో మొదటి, రెండవ ప్రధాన వాలంటీర్లు ఉండాలి.<br>• కార్యక్రమాలకు కాంప్లిమెంటరీ (డిఫాల్ట్) ప్లానింగ్ ఉండాలి. |

# శ్రమతో సేవ – సేవతో కైవల్యం

# జై సద్గురు రాయా